# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 438 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.14.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# కాళేశ్వరం ప్రాజెక్టు రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు






**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13**

2023 సంవత్సరంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వరదల కారణంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ అమలు చేసి, కాళేశ్వరం రక్షణ కోసం చర్యలు చేపట్టాలని హైకోర్టులో పిల్ దాఖలు చేసిన చెరుకు సుధాకర్, ఇతర వ్యక్తులు ఈ పిల్ విచారిస్తూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ సెక్షన్ 39 ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు గతంలో కాళేశ్వరం రక్షణకు చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను ఎంత వరకు అమలు చేశారో నివేదిక అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

## వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రజలకు తక్షణ సమాచారం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 13**



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్ల, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

వరద నీటిని సద్వినియోగం చేయండి

ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృధాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్ధ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు- వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

గండ్లు పడకుండా గట్లు పటిష్ట పర్చాలి

మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్ లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్ లను తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులతో మాట్లాడిన హరీష్ రావు



**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 13**

సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు ఓ కార్యకర్త ఇంటికి పరామర్శకు వెళ్లి తిరిగి వస్తుండగా, రైతులను చూసి ఆగిన హరీష్ రావు గత నెల రోజులుగా యూరియా కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని, ఒక ఆధార్ కార్డుకు ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని హరీష్ రావుతో వాపోయిన రైతులు ఈ ప్రభుత్వం వచ్చాక తమ బతుకులు ఆగం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు అధైర్య పడవద్దని, రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చిన హరీష్ రావు వ్యవసాయ అధికారులతో మాట్లాడి, యూరియా బ్యాగుల సరఫరా పెంచాలని చెప్పిన హరీష్ రావు


# తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఈసీ ఏర్పాట్లు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ బీసీ రిజర్వేషన్లపై అధికార పార్టీ నాలుగైదు రోజుల్లో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పిఎసి సమావేశాన్ని ఈ నెల 16 లేదా 17వ తేదీన నిర్వహించనున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతుంది, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంశం తేలేకపోవడంతో పార్టీ పరంగా ఎన్నికలను అమలు చేయాలని చూస్తుంది. కాగా ఇప్పటికే గుజరాత్ నుంచి 37,530 బ్యాలెట్ బాక్స్ లను హైదరాబాద్ కు తరలించినట్టు తెలుస్తుంది, రెండు మూడు రోజుల్లో జిల్లాల వారీగా అవి పంపిణీ చేయమన్నారు

# ఆగస్టు 15 నుంచి కొత్త పాస్ బుక్స్ పంపిణీ!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 13**

రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఆగస్టు 15-31 వరకు తొలి విడతగా కొత్త పాస్బుక్కు కొంతమంది రైతులకు అందిస్తారని తెలుస్తోంది. గత ప్రభుత్వం పాస్బుక్స్లో అప్పటి సీఎం జగన్ ఫొటో ముద్రించిన విషయం తెలిసిందే. వాటిని మార్చి రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలను రూపొందించింది. విడతల వారీగా 20 లక్షల మందికిపైగా రైతులకు ఈ కొత్త పాస్బుక్స్ అందించనుంది.

# విజయవాడ నెహ్రూ బస్‌స్టేషన్ వేదికగా నేడు 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



విజయవాడ : ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేలా స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం సాయంత్రం విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ సిటీ టెర్మినల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన సమీక్షలో ముఖ్యమంత్రి ప్రాంగణానికి వచ్చే ఏరియాలో ఏ విధమైన ట్రాఫిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచిస్తూ, వారు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రజలకు ఏ విధమైన అడ్డంకులు కలగకూడదన్న చంద్రబాబు ఆకాంక్ష మేరకు చర్యలు చేపట్టాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అందరు మహిళలే వస్తున్నందున్న అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ప్రారంభించే బస్సులు ఉంచే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిపి సరిత, డిసిపి (ఐఎస్ డబ్ల్యూ) ఎస్‌విడి ప్రసాద్, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ ఎమ్.వై. దానం తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయికి 'జిల్లాల' సబ్ కమిటీ

అమరావతి బ్యూరో : జిల్లా పేర్లు, సరిహద్దుల మార్పులపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గసబ్‌కమిటీ క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లనుంది. బుధవారం నాడు సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. ఈ సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులు అనిత,పి.నారాయణ, బిసి జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 29,30తేదీల్లో ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు చెప్పారు.









# అమరావతి మీడియాతో సీఎం చంద్రబాబు చిట్‌చాట్.



**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 13**

ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతిహామీ నెరవేరుస్తాం.. ఉచిత బస్సుతో సూపర్-6 హామీలు పూర్తయినట్లే. ఉచిత బస్సు ప్రయాణానికి సర్వం సిద్ధం చేశాం.. పాలన పట్ల ప్రజలు చాలా సంతృప్తిగా ఉన్నారు. తాను ఎప్పుడూ చేసే అరాచకాలు ఈసారి జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నాడు.. జగన్ నైజం ఏంటో ప్రజలకు తెలిసిందే. వైఎస్ఆర్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. నామినేషన్ వేయడానికే భయపడే పరిస్థితులనుంచి11మంది నామినేషన్ వేయగలిగారు. 2 పోలింగ్ బూత్‌ల్లో రీపోలింగ్ ఎప్పుడైనా జరిగిందా?.. శాంతిభద్రతల నిర్వహణ పటిష్టంగా ఉన్నందునే ప్రజలు ధైర్యంగా బయటకు వచ్చి ఓటేశారు సీఎం చంద్రబాబు

# మానవత్వం చాటుకున్న విశ్వామిత్ర చౌహాన్

తెలంగాణ మహిళా ఉద్యమ నాయకురాలికి నేను సైతం అండగా..




నివాస్ న్యూస్ చుంచు పల్లి

పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ వృక్షామిత్రుడిగానే కాకుండా సమాజ సేవలో నేను సైతం అంటూ చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు కొత్తగూడెం కు చెందిన "మనం దిన పత్రిక కొత్తగూడెం ఇంచార్జ్ " జంపన్న సతీమణి అయినా తెలంగాణ విద్యార్థి,మహిళ ఉద్యమ నాయకురాలు జాడి మంజుల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ తన కిట్టి బ్యాగులో దాచుకున్న ప్యాకెట్ మనీ 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు తన సొంత డబ్బులతో మొక్కలు కొనుగోలు చేసి మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు సమాజానికి ఉపయోగపడే వృక్ష జాతికి చెందిన మొక్కలు నాటుతూ ఎంతోమంది ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్ సాటి వారికి సహాయం చేయాలనే గొప్ప దృక్పథం కలిగి ఉండడం పట్ల జిల్లా వాసులు శభాష్ అని కితాబు ఇస్తున్నారు హ్యాట్సాఫ్ విశ్వామిత్ర అని కొనియాడుతున్నారు

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి , మాజీ రెడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి





ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 13

బుధవారంరోజు ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ వాస్తవ్యులు మామిడి అశోక్ - వసంత ప్రథమ పుత్రిక వాణి- స్వామి ముదిరాజ్ వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మాజీ రెడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు, సాని కొమ్ము రమేష్ రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సూడి శ్రీనివాస్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, తుమ్మ మల్లారెడ్డి, ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమొగిలి, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, కవ్వంపల్లి బాబు, మాజీ ఎంపీటీసీలు భూక్య మురళి, గండి కుమార్, మసిపెద్ది సత్యనారాయణ రావు, ఈసం రామ్మూర్తి, చేన్న విజయ్, వాంకుడోత్ రామ్ దాసు, రాజా హుస్సేన్, దూడబోయిన శ్రీనివాస్, లియాకత్ ఆలీ, ఇరుపవిజయ, సానికొమ్ము ఆదిరెడ్డి గడ్డమీద భాస్కర్, నేరెళ్ల శంకర్, రాజు, సురేష్ రెడ్డి, అలిమియా, చంటి తదితరులు పాల్గొన్నారు


# ఇష్టారీతిగా ప్రయివేట్ హాస్టల్స్

నివాస్ న్యూస్ ప్రతినిధి రాజమహేంద్రవరం ప్రైవేట్ హాస్టల్స్‌పై అధికార యంత్రాంగం పర్యవేక్షణ కరువయ్యింది. అనుమతులు లేకుండానే పదుల సంఖ్యలో యథేచ్ఛగా నిర్వాహకులు వ్యాపారం సాగిస్తున్నారు. వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నా, నాణ్యత లేని భోజనం పెడుతున్నప్పటికీ గతి లేని పరిస్థితులలో విద్యార్థులు అక్కడే ఉంటున్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు విస్తరించడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు విద్యనభ్యసించేందుకు తరలి వస్తున్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లలో ఒక్క సీటు కూడా అదనంగా కేటాయించే అవకాశం లేకపోవటంతో ప్రైవేటును ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ హాస్టల్స్ నిర్వహకులు విద్యార్థుల జేబులను గుల్ల చేస్తున్నారు. నగరంలో సుమారు 30 నుంచి 40 వరకూ హాస్టళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. అత్యధిక హాస్టల్స్‌లో ఫుడ్ సేఫ్టీ, పారిశుధ్యం నిర్వహణ, ఫైర్ సేఫ్టీ, ట్రేడ్ లైసెన్సు వంటివి లేకుండానే అడ్డగోలుగా నిర్వహిస్తున్నారు. కానీ వీటివైపు ఇటు విద్యాశాఖ గానీ, మున్సిపల్ యంత్రాంగం కానీ కన్నెత్తి చూడటంలేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.కనిపించని భద్రతా చర్యలుజిల్లా కేంద్రంలో అధిక సంఖ్యలో బాలికల హాస్టల్స్ ఉన్నాయి. వీటిలో చాలా హాస్టల్స్ దగ్గర నిర్వహకులు సరైన భద్రతా చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని బాలికల హాస్టళ్ల దగ్గర రాత్రి 10 నుంచి 11 గంటల వరకూ యువకులు హల్‌చల్ చేస్తారని, ఆ సమయంలో కూడా బాలికలు బయటకి వస్తున్నారని తెలుస్తోంది. కొంతమంది బాలికలు రాత్రి ఎక్కువ సమయం బయటకి వచ్చినా పట్టించుకోకుండా తిరిగి హాస్టల్స్‌లోనికి రానిస్తున్నారని తెలుస్తోంది.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డి చొరవతో నల్ల బిల్లులు మాఫీ

బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





CINNAMILE ANJI REDDY, MLC
...uates Constituency
...ak, Nizamabad,
...nagar, Adilabad)
...e : +91 9848010980

Address : H.No. 4-46/13/B
Sai Nagar Colony, Road No. 2
BHEL Bus Depot Road
Ramachandrapuram - 502 319
Sangareddy Dist. Telangana
E-mail : canjireddymlc@gmail.com

Lr.No:- 016/MLC-CAR/Dated:-05/06/2025

To,
Sri. Ashok Reddy IAS Garu,
Managing Director,
HMWSS & SB
Hyderabad.

Sir,
Sub: - Provide free water connection in polluted villages of Bollarum Municipality in Patancheru constituency – Requesting – regarding.
Ref: - Application No. 69 of 2013, (WP no:-3518 of 1996 AP high Court Before the Green Tribunal Southern Zone Chennai)
*****

I wish to inform that the Bollarum municipality and surrounding villages currently facing severe alarming crisis due to industrial pollution, the residents of these villages particularly the most vulnerable sections of the community including women and children and the elderly are suffering immensely from lack of access to safe and potable drinking water.

Further I bring to kind your notice that the water works officers forcefully installing meters to water connection and collecting bills from public in Bollarum municipal area. The NGT has issued numerous directions to state governments, mandating proactive measures to combat water pollution and safeguard public health.

Hence I request the Sri. Ashok Reddy IAS Garu, Managing Director, HMWSS & SB, Government of Telangana, kindly instruct to concern for provide free water supply for Bollarum Municipal Public and implement Hon'ble Supreme Court and NGT( National Green Tribunal) instruction.

With regards

CINNAMILE ANJI REDDY
MLC

1

సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 13

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అధికారులు బలవంతంగా నీటి బిల్లులు వసూలు చేస్తే ఊరుకోమని, స్థానికులు బిల్లు లు కట్టొద్దని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి అన్నారు.. బొల్లారం, పరిసర ప్రాంతాలు నీటి కలుషితం కావడం వల్ల మున్సిపాలిటీ పరిధిలోని నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా మంచినీరు అందాలని ఉద్దేశ్యంతో ఇటీవల మన ప్రియతమా నాయకులు ఎం ఎల్ సి అంజిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా.. ఎం.ఎల్.సి ఇటీవల హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ఎం.డి శ్రీ అశోక్ కుమార్ ఐ.ఏ.ఎస్.ని కలిసి కోరడం జరిగింది. ఈ క్రమంలో ఎండీ గారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ క్రమంలో బొల్లారం మున్సిపాలిటీ లో విధించిన నీటి పన్ను వసూలు చేయకుండా చూడాలని వారికి సూచించడం జరిగింది. కొంతమంది అధికారులు బొల్లారం మున్సిపాలిటీ లో ప్రజలకు ఉచిత మంచినీరు అందించకుండా ప్రజలను నీటి మీటర్లు విధించి డబ్బులు వసూలు చేస్తున్నారని,

ఇక్కడి ప్రభుత్వ చేతగాని తనంగా భావిస్తున్నామన్నారు.

బొల్లారం ప్రజలకు ఉచితంగా మంచినీరు అందే విధంగా బీజేపీ కృషి చేస్తామని హామీ చేస్తామన్నారు. ఒకవేళ నీటి మీటర్లు పెడితే బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్లో చేపట్టి వెంటనే తొలగించే ప్రక్రియ చేపడతామన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా బీజేపీ వారికి అండగా ఉండి వారి పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉ ఒదన్నారు. ఈ కార్యక్రమం లో బొల్లారం మున్సిపల్ ప్రెసిడెంట్ కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సీనియర్ నాయకుడు టి రవీందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ అఖిల్ సీనియర్ శ్రీకాంత్ చారి ఎస్సీ మచ్చ అధ్యక్షుడు అరుణ్ బిజెపి కార్యకర్తలు ఉన్నారు.

# తాడు సహాయంతో గర్భిణీ మహిళను వాగు దాటించిన పోలీసులు



మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 13

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం నర్సాపూర్ గ్రామంలో భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న నర్సాపూర్ వాగు పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణీ మహిళను తాడు సహాయంతో వాగు దాటించిన పోలీసులు, గ్రామస్తులు

# శిశుమందిర్ లో చదువుతున్నట్టు గిరిజనపిల్లలకి మృతి స్వగ్రామం ఇవ్వడం జరుగుతుంది



భద్రాచలం నివాస్ న్యూస్ 13 ఆగస్టు

వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి భద్రాచలంలో శిశు మందిర్ లో చదువుతున్నటువంటి గిరిజన పిల్లలు. సోయం భవ్య శ్రీ,భాను శ్రీ ఈ చిన్నారులకి చదువుకునే అవసరార్థం %శ్రీ% భృతి స్వగ్రామం ని ఇవ్వటం జరుగుతుంది వీళ్ళది స్వగ్రామం చెలిమెల గ్రామం చర్ల మండలం తండ్రి లేక ముగ్గురు ఆడపిల్లలతోని ఒక అబ్బాయి తోని ఇబ్బంది పడుతున్న తల్లిని చూసి వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ చెప్పగా హైదరాబాద్ తుమ్మలపల్లి.స్ఫూర్తి ఆడపిల్లల్ని చదివించడానికి ముందుకు వచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్య గీత మాత ఆ విద్యార్థుల కొరకు ఇచ్చిన ధనాన్ని తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ పెద్దాడ ఆశాలత పాల్గొన్నారు ఇంకా కడలి నాగరాజు ఆచార్యులు సంతోషం వ్యక్తం చేశారు తుమ్మలపల్లి స్ఫూర్తి కి ధన్యవాదాలు తెలిపారు ఇంత చిన్న వయసులోనే ఇలాంటి ఆలోచన గొప్ప విశేషం అని అభినందించారు

# భారీ వర్షాల దృష్ట్యా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పిలుపు



మహబూబాబాద్ నియోజకవర్గం నివాస్ న్యూస్ ఆగస్టు 13 రానున్న 48 గంటలపాటు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి, నాయకుడు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న వసతి ప్రాంతాలను గుర్తించి తక్షణమే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలన్నారు. "గతంలో ఎదుర్కొన్న పరిస్థితుల అనుభవాన్ని పాఠంగా తీసుకొని, ఈసారి మరింత వేగంగా స్పందించాలి. వర్షం, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల పక్కనే ఉండి ఆపన్నహస్తం అందించడం మన ధర్మం" అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు. విపత్తు నిర్వహణ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి, సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అలాగే, ఎటువంటి అత్యవసర సహాయం కావాలన్నా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు నేరుగా సహాయం కోసం క్రింది నంబర్లకు ఫోన్ చేయవచ్చని చెప్పారు డా.మురళీ నాయక్ ఎమ్మెల్యే:83284 73007 వీరభద్రం పి ఎ TO డా మురళీ నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే: 9032817226 నరేష్ Pro To Mahabubabad Mla :7680909020,9493118021 "ప్రజల ప్రాణ భద్రత, వారి ఆస్తుల రక్షణే ప్రథమ కర్తవ్యం. కష్టకాలంలో పార్టీ శ్రేణులు ముందుండి సేవ చేయాలి" అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పిలుపునిచ్చారు

# టిక్కెట్ ఎలా తెచ్చుకోవాలో తెలుసుకున్న అజర్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ తనకు కాకుండా చేస్తున్నారని .. తనకు సోనియా, రాహుల్ ఆశీస్సులున్నాయని ఇటీవల అజహరుద్దీన్ చెప్పారు. అది ఆషామాషీగా కాదని నేరుగా ఢిల్లీ వెళ్లి వాళ్లతో సమావేశమై ఆ ఫోటోలను విడుదల చేశారు. సోనియా గాంధీ ఇటీవలి కాలంలో రాజకీయ సమావేశాలు అతి తక్కువగా నిర్వహిస్తున్నారు. ఇలా టిక్కెట్ల కోసం వచ్చే వారిని అసలు కలవడం లేదు. కానీ అజహరుద్దీన్ అంటే సోనియాకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. అందుకే కలిశారు. తర్వాత రాహుల్ తోనూ అజహర్ భేటీ అయ్యారు. అజహరుద్దీన్ దూకుడు చూస్తూంటే ఆయన టిక్కెట్ ఖరారు చేసుకొచ్చేశారని అనుకోవాలి. ఇప్పటికి జూబ్లీహిల్స్ నుంచి తానే పోటీ చేస్తానని ప్రకటించారు. దానికి కౌంటర్ గా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ టిక్కెట్ హైకమాండ్ ఖరారు చేస్తుందని ఎవరూ అలా ప్రకటించుకోవద్దని కూడా వార్నింగ్ ఇచ్చారు. ఇక తాను చెప్పుకోవడం ఎందుకని.. .ఢిల్లీ నుంచే పనులు చక్క బెట్టేస్తున్నారు అజహరుద్దన్. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి అజరుద్దీనే పోటీ చేశారు. చివరి క్షణంలో టిక్కెట్ ఖరారు చేశారు. అయితే గత ఎన్నికల్లో మజ్లిస్ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉండటంతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ వరుసగా మూడో సారి ఎన్నికయ్యారు. కానీ ఆయన అనారోగ్యంతో మృతి చెందడంతో ఇప్పుడు ఉపఎన్నిక తప్పడం లేదు. ఈ ఉపఎన్నికలో సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోలేకపోతే పార్టీ పరిస్థితి దిగజారుతుందని కేటీఆర్ భయపడుతున్నారు. అధికారంలో ఉండి గెలవలేకపోతే వ్యతిరేకత పెరుగుతోందని అనుకుంటారని రేవంత్ అనుకుంటున్నారు . అందుకే ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

# కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆర్థిక సహాయం 17వేల రూపాయలు





ములుగు కన్నాయిగూడెం నివాస్ న్యూస్ ఆగస్టు 13

బుధవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ బుట్టాయిగూడెం గ్రామ యూత్ అధ్యక్షులు జాడి రాజాబాబు, తండ్రి అయినా జాడి అంకుల్ ఇటీవలే మృతి చెందగా ఈరోజు దశదినకర్మలకు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆర్థిక సహాయంగా 17వేల రూపాయిలు ఆర్థిక సహాయంలి అందజేసి ఆ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు వీరివెంట బి.ఆర్.ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల నాయకులు పూజారి కిషోర్ కావిరి చిన్నికృష్ణ కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు నర్రేల అశోక్ కన్నాయిగూడెం మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు మావూరి వెంకటయ్య బుట్టాయిగూడెం గ్రామ అధ్యక్షులు సునారికాని సుధాకర్ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్ కన్నాయిగూడెం బీసీ సెల్ అధ్యక్షులు మంచాల లక్ష్మినారాయణ కావిరి నర్సింహారావు కొండగోర్ల వెంకటేష్ జనగాం రవీందర్ కావిరి నాగమల్లయ్య కుమ్మరి నాగార్జున్ కుమ్మరి నాగరాజు కావిరి పోలయ్య సునారికాని మల్లయ్య కావిరి సమ్మయ్య కుమ్మరి వెంకట్ స్వామి కుమ్మరి హరిబాబు(కొత్తూరు) సునారికాని ప్రేమయ్య కావిరి బక్కయ్య కుమ్మరి నర్సింహారావు కుమ్మరి దుర్గారావు(కొత్తూరు) జనగాం పిచ్చి కుమ్మరి అంకుల్ సునారికాని సమ్మయ్య (కారోబార్) కావిరి వెంకట్ స్వామి సునారికాని సత్యం దుర్గం రాజు కుమార్ కావిరి అంజన్ రావు తొంగళి సుమన్ కుటుంబం సభ్యులు బుట్టాయిగూడెం గ్రామ పెద్ద మనసులు తదితరులు పాలుగోన్నారు,

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 7 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ





పటాన్చెరు నివాస్ న్యూస్ ఆగస్టు 13

ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

# ట్రంప్ సుంకాలను నిరసిస్తూ ధర్నా

తాళ్లరేవు : నివాస్ న్యూస్ ప్రతినిధి భారత దేశ రైతాంగం, పరిశ్రమలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టేకుమూడు ఈశ్వరరావు, కెఎస్. శ్రీనివాస్ మాట్లాడారు. దేశ రైతాంగం తన విత్తనం పై హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, మహా రాష్ట్రలో బంగాళాదుంప విత్తనంపై పెప్సీ కంపెనీ రైతులపై కేసులు పెట్టి తాము ఇచ్చిన విత్తనం మాత్రమే వేయాలని బెదిరిస్తుందని అన్నారు. ఇప్పటికే పత్తి, మిర్చి వంటి పంటల్లో బీటీ విత్తనాలు వచ్చాయని, ఆహార పంటల్లో విత్తనాలపై బహుళ జాతి కంపెనీలు పెత్తనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని విమర్శించారు.

## మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రం నుండి ఏజెన్సీ గ్రామాలకు వెళ్లే బురదమైయమైన ప్రధాన రహదారి



మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 13

పై గ్రామస్థుల వారి నాట్లు వేసి నిరసన. గత పది రోజులుగా రహదారిపై నీరు నిలిచి ఉండటంతో పట్టించుకోని అధికారులు వర్షాకాలం కావడంతో విష జ్వరాలు ప్రబాలుతున్నాయని గ్రామస్తుల ఆగ్రహం. ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.

## అమరావతి నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సహచర మంత్రులు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 13

నేడు సచివాలయంలోని 5 వ బ్లాక్ లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సహచర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయస్వామి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ0, సుపరిపాలన, ఏడాది కాలంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్న పెట్టుబడులుపై చర్చించిన మంత్రులు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు.

### గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకం రద్దు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13

రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తదుపరి నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయన్న సుప్రీం దాసోజు శ్రావణ్, సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల గవర్నర్ తిరస్కరణపై కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలు. తమ అభ్యర్థిత్వన్ని గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన దాసోజు శ్రావణ్, సత్యనారాయణ. తదుపరి విచారణ సెప్టెంబర్ 17 కు వాయిదా. గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నియామకం.. ఆగస్టు 14, 2024తీర్పులో మార్పులు చేసిన సుప్రీంకోర్టు. ఆదేశాలు ఇచ్చిన జస్టిస్ పిఎస్ నరసింహ , జస్టిస్ అతుల్ ఎస్ చందుర్కర్ ధర్మాశనం

## అమరావతి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 13

జిల్లాల సరిహద్దులు,పేర్ల పై వచ్చిన అభ్యంతరాలపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం. సెక్రటేరియట్ లో జరిగిన మెదటి సమావేశానికి ఇతర మంత్రులతో కలిసి హాజరైన మంత్రి నారాయణ

## రైలు ప్రయాణికులకు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13

ఆగస్టు 14 నుంచి 5 రోజుల పాటు 10 రైళ్లు రద్దు!

పాపట్పల్లి – డోర్నకల్ మధ్య ట్రాక్ పనుల కారణం. మరిన్ని రైళ్లు పాక్షిక రద్దు, మార్గమార్పులు, ఆలస్యాలు! ఆగస్టు 14 నుంచి 5 రోజులపాటు రద్దయిన రైళ్లు ఇవే... డోర్నకల్– విజయవాడ (ట్రెయిన్ నెంబర్ 67767)– విజయవాడ– డోర్నకల్ (ట్రెయిన్ నెంబర్ 67768)– కాజీపేట– డోర్నకల్ (ట్రెయిన్ నెంబర్ 67765) డోర్నకల్– కాజీపేట (ట్రెయిన్ నెంబర్ 67766) విజయవాడ– సికింద్రాబాద్ (ట్రెయిన్ నెంబర్ 12713) సికింద్రాబాద్– విజయవాడ (ట్రెయిన్ నెంబర్ 12714) విజయవాడ– భద్రాచలం రోడ్ (ట్రెయిన్ నెంబర్ 67215)– భద్రాచలం రోడ్– విజయవాడ (ట్రెయిన్ నెంబర్ 67216) గుంటూరు– సికింద్రాబాద్ (ట్రెయిన్ నెంబర్ 12705)– సికింద్రాబాద్– గుంటూరు (ట్రెయిన్ నెంబర్ 12706) సహాయం కోసం 139 డయల్ చేయండి.

## విజయవాడ లిక్కర్ స్కామ్ కేసులో 12 మంది నిందితులను ఏసీబీ కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరుపరిచిన సిట్.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు ,13

హైదరాబాద్లో సిట్ సీజ్ చేసిన రూ.11 కోట్ల విషయంలో ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని కోర్టుకు తెలిపిన రాజ్ కసిరెడ్డి. కాల్ డేటా రికార్డ్సను స్వచ్ఛంద సంస్థతో విచారణ జరిపితే అసలు విషయం బయటకు వస్తుందని చెప్పిన రాజ్ కసిరెడ్డి.ఎస్ బి ఐ సిట్ కలిసి ఆధారాలను ధ్వంసం చేస్తున్నాయని కోర్టు దృష్టికి తెచ్చిన రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాది.

## ముగిసిన మంచు లక్ష్మి ఈడీ విచారణ




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13

బెట్టింగ్ యాప్స్ కేసులో మూడున్నర గంటలపాటు విచారణ పలు గేమింగ్ యాప్లను ప్రమోట్ చేసిన మంచు లక్ష్మి బ్యాంక్ స్టేట్మెంట్లు ఈడీకి అందించిన మంచు లక్ష్మి

## హరిగర్ తిరంగా సందర్భంగా ఈరోజు నాగారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ సైనిక్ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం..,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 13 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

హరిగర్ తిరంగా సందర్భంగా ఈరోజు నాగారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ సైనిక్ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో నాగారం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మరియు నాగారం మున్సిపల్ హరి తిరంగా కన్వీనర్ పిజ్జా శ్రీను మరియు నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు కార్యక్రమం జరగడం జరిగింది ఈ కార్యక్రమంలో పదిమంది మాజీ మాజీ సైనిక ఉద్యోగులను సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు హాజరవడం జరిగింది....

## పోలవరంలో భూములు మాయం !

ఏలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి పోలవరంలో భూములు మాయమయ్యాయి. నిర్వాసితుల కోసం సేకరించిన భూముల్లో వెయ్యికి పైగా ఎకరాలు ప్రస్తుతం ఎక్కడున్నాయో..ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియడం లేదు. ప్రజాప్రతినిధులు, పెత్తందార్ల గుప్పిట్లో ఈ భూములు బంధీ అయినందునే రెవెన్యూ అధికారులు సైతం వీటి గురించి నోరు మెదపడం లేదని విమర్శలొస్తున్నాయి. ఇదే నేపథ్యంలో పోలవరం నిర్వాసితుల కోసం మరో ఏడు వేల ఎకరాలు భూసేకరణ చేపట్టాలని ప్రభుత్వం కసరత్తు చేస్తుండటం అనేక సందేహాలకు తావిస్తోంది. పైగా గిరిజనులు సాగు చేస్తున్న భూములనే లక్ష్యంగా చేసుకొని ఈ దఫా భూసేకరణ చేస్తుండటంతో స్థానిక ఆదివాసీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో ఏజెన్సీ మండలాలైన జీలుగుమిల్లి, బుట్టాయగూడెంల్లో గతంలో పోలవరం నిర్వాసితుల కోసం సేకరించిన వెయ్యి ఎకరాల మిగులు భూములు ఏమయ్యాయో రెవెన్యూ అధికారులు గుట్టువిప్పడం లేదు.

## వీధుల్లో ఒక్క కుక్క ఉండకూడదు వెంటనే షెల్టర్లకు సుప్రీంకోర్టు ఆదేశం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13

దేశ రాజధాని ఢిల్లీలో కుక్క కాటు కేసులు పెరిగిపోతున్న వేళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది వీలైనంత త్వరగా డాగ్ షెల్టర్లు ఏర్పాటు చేసి వాటిని తరలించాలని సూచించింది ఏదైనా సంస్థ లేదా వ్యక్తులు వీధి శునకాలను తీసుకెళ్లకుండా అడ్డుకుంటే తదుపరి చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది వీధి కుక్కల బెడద చాలా దారుణంగా ఉందన్న సుప్రీంకోర్టు, ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఈ ఆదేశాలను జారీ చేస్తున్నట్లు పేర్కొంది ఢిల్లీ ప్రభుత్వం సహా స్థానిక యంత్రాంగాలు కలిసి ఈ డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది ఆ డాగ్ షెల్టర్లలో తగినంత సిబ్బందిని ఉంచి స్టెరిలైజేషన్, ఇమ్యునైజేషన్ ప్రక్రియలను సత్వరమే చేపట్టాలని నిర్దేశించింది పరిస్థితి చాలా భయంకరంగా ఉందన్న సుప్రీం, తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది అన్ని వీధుల నుంచి శునకాలను వెంటనే తీసుకెళ్లడం ప్రారంభించాలని సూచించింది అయితే ఈ ప్రక్రియ ఎలా నిర్వహించాలో? అధికారులు నిర్ణయించుకోవచ్చని సూచించింది వాటిని తిరిగి వీధులు, కాలనీలలో విడుదల చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది వీధి శునకాలను తీసుకెళ్లకుండా ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది శిశువులు, చిన్నారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వీధికుక్కల బారిన పడకూడదని పేర్కొంది వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్థివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరారు అందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు అయితే, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడం వల్ల అది నిలిచిపోయిందని వివరించారు దీంతో ఆగ్రహించిన ధర్మాసనం రేబిస్ తో చనిపోయినవారిని జంతు ప్రేమికులందరూ కలిసి తిరిగి తీసుకురాగలుతారా? అంటూ ప్రశ్నించింది వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు వీధి కుక్కులను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించబోమని కూడా పేర్కొంది కుక్క కాటు కేసులను నివేదించడానికి వారంలోపు ఒక హెల్ప్ లైన్ ను ప్రారంభించాలని పౌర అధికారులకు సూచించింది దేశంలో వీధి కుక్కల బెడదపై మీడియాలో వచ్చిన కథనాలకు సుప్రీంకోర్టు స్పందించి, ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్తో కూడిన ధర్మాసనం విచారణను చేట్టిందిఅయితే ఈ విషయంపై కేంద్రం నుంచి మాత్రమే వాదనలు వింటామని జంతు ప్రేమికులు లేదా మరే ఇతర పార్టీల నుంచి వచ్చిన పిటిషన్లపై విచారించలేమని స్పష్ట చేసింది ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఆదేశాలను జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది

## రీపోలింగ్ కోరిఇప్పుడు బహిష్కరించడమేంటి? బీటెక్ రవి ఫైర్

**పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో అనూహ్య పరిణామం**
**రెండు బూత్లలో రీపోలింగ్ను బహిష్కరించిన వైఎస్సార్సీపీ**
**ఓటమి భయంతోనే వైఎస్సార్సీపీ ఈ నిర్ణయం తీసుకుందని టీడీపీ ఆరోపణ**
**రీపోలింగ్ అడిగింది వాళ్లే, పారిపోయేది వాళ్లేనంటూ బీటెక్ రవి విమర్శ**
**రాజారెడ్డి రాజ్యాంగం వద్దని ప్రజలు తీర్పిచ్చారని టీడీపీ నేతల వ్యాఖ్య**


ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 13




కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ జడ్పీటీసీ ఉపఎన్నికలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. రీపోలింగ్ కోరిన వైఎస్సార్సీపీ, ఇప్పుడు ఎన్నికల సంఘం ఆదేశించిన రెండు బూత్ల రీపోలింగ్ను బహిష్కరించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఓటమి భయంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా పారిపోతోందని తెలుగుదేశం పార్టీ నేత బీటెక్ రవి తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. "మొదట 15 బూత్లలో రీపోలింగ్ జరపాలని డిమాండ్ చేసింది వైఎస్సార్సీపీ. ఇప్పుడు ఎన్నికల సంఘం రెండు బూత్లలో రీపోలింగ్కు ఆదేశిస్తే, దానిని బహిష్కరిస్తున్నామని వైఎస్ అవినాశ్ రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉంది. ప్రజాస్వామ్యంపైనా, ప్రజలపైనా నమ్మకం ఉంటే ఈ రెండు బూత్లలో రీపోలింగ్ ను ఎందుకు అంగీకరించడం లేదు? ప్రజలు మీకు ఓటు వేయరని, మీరు ఓడిపోతారని స్పష్టంగా తెలియడం వల్లే ఈ బాయ్కాట్ డ్రామా ఆడుతున్నారు" అని బీటెక్ రవి ఆరోపించారు. ఈ రెండు బూత్లలో ఎన్నికలు జరిగితే ఎలాగూ మళ్లీ రీపోలింగ్ రాదని, అలాంటప్పుడు పోటీ నుంచి ఎందుకు తప్పుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు తమ వైపు లేరన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక, వైఎస్సార్సీపీ ఈ విధంగా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. ఇదే విషయంపై ఇతర టీడీపీ నేతలు మాట్లాడుతూ, ఇది వైఎస్సార్సీపీ ఆడుతున్న "డైవర్షన్ పాలిటిక్స్" అని ఆరోపించారు. పోలింగ్ రోజు సాయంత్రం ఫీడ్బ్యాక్ తీసుకున్న తర్వాత తమకు ఓట్లు పడలేదని నిర్ధారించుకుని, కావాలనే రీపోలింగ్ వివాదాన్ని తెరపైకి తెచ్చారని అన్నారు. ఇప్పుడు తమ ఓటమిని కప్పిపుచ్చుకోవడానికి ఎన్నికల సంఘం, పోలీసులు, టీడీపీపై నెపం మోపుతున్నారని, రేపు మీడియాపైనా ఆరోపణలు చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని ఎద్దేవా చేశారు. "గతంలో ఇక్కడ రాజారెడ్డి రాజ్యాంగం నడిచింది. కానీ ఇప్పుడు ప్రజలు ఆ పాలన వద్దు, అంబేద్కర్ రాజ్యాంగం కావాలని కోరుకుంటున్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి లతారెడ్డికి ఓటు వేసి తమ అభిప్రాయాన్ని స్పష్టం చేస్తున్నారు" అని టీడీపీ నేతలు పేర్కొన్నారు. కాగా, వైఎస్సార్సీపీ బహిష్కరించినప్పటికీ, ఈసీ ఆదేశాల మేరకు రెండు బూత్లలో రీపోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది.

## నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్పా నగర్ కాలనీలో అనుమతులకు మించి జరుగుతున్న అక్రమ నిర్మాణాలు..




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 13 నివాస్ న్యూస్ ప్రతినిధి:- నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్పా నగర్ కాలనీలో అనుమతులకు మించి జరుగుతున్న అక్రమ నిర్మాణాలు స్థానికుల ఆగ్రహానికి కారణమయ్యాయి. కాలనీ ప్రధాన రహదారి పక్కనే స్టిల్ట్ మరియు రెండు అంతస్తుల అనుమతి పొంది, అదనంగా పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టారు.ఇదే కాకుండా, పార్కింగ్ కోసం మాత్రమే కేటాయించవలసిన స్టిల్ట్ ఫ్లోర్ను పూర్తిగా ఫ్లోర్గా మార్చి, కమర్షియల్ షట్టర్ ను ఏర్పాటు చేశారు. ఈ విధంగా బహిరంగంగా జరుగుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు."వారికి భారీ ముడుపులు ముట్టాయా?" అని అనుమానం వ్యక్తం చేసత్తూ, ఇలాంటి అనుమతి లేని నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంలో వెనుకాడబోమని స్థానికులు హెచ్చరించారు...

## అక్టోబర్ 25, 26 తేదీల్లో బాలోత్సవం

నివాస్ న్యూస్ ప్రతినిధి

రాజమహేంద్రవరం అక్టోబర్ 25 26వ తేదీల్లో గోదావరి బాలోత్సవం ఆధ్వర్యాన మూడో పిల్లల పండుగ నిర్వహిస్తున్నట్టు బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి తెలిపారు. నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత పిల్లల పండుగ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం పి.తులసి మాట్లాడుతూ పిల్లల పండుగలో చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. గత ఫిబ్రవరిలో జరగాల్సిన కార్యక్రమం ఎంఎల్సి ఎన్నికల రీత్యా వాయిదా వేసినట్టు తెలిపారు. అప్పుడే అన్ని స్కూల్స్కూ రిజిస్ట్రేషన్ ఫామ్స్తో కూడిన బ్రోచర్స్ అందించామని, వాటినే ఇప్పుడు చిన్నారుల పేర్లు రిజిస్ట్రేషన్ కోసం ఉపయోగించుకోవచ్చని ఆమె చెప్పారు. ఆ బ్రోచర్లో పాత తేదీల మార్పులు చేసి డిజిటల్ బ్రోచర్ని అన్ని స్కూల్స్కి వాట్సాప్ ద్వారా అందిస్తామని తెలిపారు. రెండేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఏటా సుమారు పదివేల మంది హాజరవుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం బాలోత్సవంలో కల్చరల్, అకడమిక్ విభాగాలలో కొత్త అంశాలు సైన్స్, గణితం, డిబేట్, వాయిద్య పరికరాలు, బుర్రకథ వంటివి చేర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి బాలోత్సవం అసోసియేట్ అధ్యక్షులు వివిఎస్.కృష్ణకుమార్, ఉపాధ్యక్షులు నవీన కుమారి, ప్రధాన కార్యదర్శి డి.సాయిబాబా, కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ఢిల్లీ లో కిషన్ రెడ్డి - వేముల అశోక్ భేటీ



**న్యూఢిల్లీ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 13:**

ఈ రోజు ఉదయం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రివర్యులు గి. కిషన్ రెడ్డి ని సీనియర్ అడ్వకేట్ వేముల అశోక్ గౌరవపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో బొగ్గు మరియు గనుల రంగ అభివృద్ధి, వనరుల సమర్థ వినియోగం, ఆధునిక సాంకేతిక మైనింగ్ పద్ధతులు, అలాగే స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాల విస్తరణపై విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రివర్యులు ఈ అంశాలపై సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేసి, భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.


# తెలంగాణలో 11 జిల్లాలకు రెడ్ అలర్ట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13**

తెలంగాణలో 11 జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 11 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, సూర్యాపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ఇచ్చింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది

# టీజీఎస్ఆర్టీసీ రాఖీ రికార్డు 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13**

రాఖీ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. 6 రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా..అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయి. ఈ నెల 9న రాఖీ పండుగ నాడు 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించారు. 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల మంది రాకపోకలు సాగించారు.

# ముంపు ప్రాంతాల్లో సిపిఎం పరిశీలన



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పెదకాకాని : భారీ వర్షాలకు మండల కేంద్రమైన పెదకాకాని, నంబూరు, గొల్లమూడి ఉప్పలపాడు గ్రామాల్లోని పొలాలు నీట మునిగాయి. పొలాలు చెరువుల్లా మారాయి. నంబూరు, గోల్లమూడి గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# గుడ్ న్యూస్ భూమి లేని రైతులకు త్వరలోనే భూ పట్టాల పంపిణీ!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 13**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకోనుంది. భూమి లేని రైతులకు త్వరలోనే భూ పట్టాలను అందించనుంది. అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికై.. ప్రభుత్వం జిల్లా స్థాయిలో అసైన్డ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో అర్హులకు యాజమాన్య హక్కులు లభించనున్నాయి. అంతే కాకుండా.. ఈ కమిటీలు కొత్త వారికి కూడా భూ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నాయి. ప్రభుత్వ నిర్ణయంపై పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్వాతంత్ర్యోమంలో జైలుపాలు.. గుర్తింపే లేని యోధులు..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మాచర్ల రూరల్ : ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. స్వాతంత్ర్య ఉద్యమాల్లో గ్రామ స్థాయిలో ఎందరో పాల్గొని అరెస్టులు కాబడి, జైలు జీవితాలు గడిపినా ఎందరో గుర్తింపు నోచక కనుమరుగయ్యారు. అటువంటి కోవకి చెందిన స్వాతంత్ర్య సమరయోధులే మాచర్ల దేశభక్తులు. 1921లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా సాగుతోంది. పల్నాడులో గ్రామస్తులను అడవిలోకి అడుగుపెట్టకుండా అటవీశాఖ కఠిన నియమాలు విధించారు. గ్రామాల చెంతనున్న భూములను కూడా రిజర్వులో చేర్చి ప్రజలను హించించసాగారు. ఫారెస్టు ఉద్యోగుల దౌర్జన్యాలకు మాచర్ల, చుట్టు పక్కల గ్రామాల్లోని ప్రజలు విసిగి అటవీ శాఖ ఉద్యోగులను సాంఘిక బహిష్కరణ చేశారు. వారి బట్టలు ఉతకకుండా, క్షవరం చేయకుండా, బియ్యం అమ్మకుండా, ఆహారం, పాలు, తుదకు బావిలో మంచినీరైనా తోడుకోనియ్యకుండా చేశారు. అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ షీల్డుదొర మాచర్లలో మకాం వేసి ఆయనా బహిష్కరణకు గురయ్యాడు. ఈ ఉద్యమంలో మాచర్ల పట్టణం తూర్పుబావి జెండాజెట్టు వద్ద నివాముండే నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జానహమ్మద్ చురుగ్గా పాల్గొంటూ అధికారులకు ఎటువంటి సహాయమూ అందకుండా చేశారు. 1921 జులై 21న కొందరు ఫారెస్టు గార్డులు నిబంధనలు అతిక్రమించారని అడవిలో మేస్తున్న 100 గొర్రెలు, మేకలను పట్టుకొని, 12 ఏళ్ల కాపరిని పెడరెక్కలు విరిచికట్టి, సమీపంలోనున్న మరొక బాలుడ్ని పట్టుకొని వాని దగ్గర వున్న చద్ది అన్నపు మూటను లాక్కోని, మాచర్ల సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి జీవాలను తోలుకుపోయి బందెలో పెట్టారు. నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జానహమ్మద్ కొత్తపల్లి గ్రామానికి వెళ్లి ఓ ఇంట్లో భోజనం చేస్తున్న ఇద్దరు ఫారెస్టు గార్డులను మెడలు పట్టుకొని లాగి బయటకు గెంటివేశారు. దాంతో వీరిపై కేసు నమోదైంది. మరుసటి రోజు జులై 22న ఉదయం 11 గంటలకు మేళతాళాలతో గుర్రాలపై ఊరేగుతూ నర్సరావుపేట కోర్టుకు హాజరవగా 8 నెలల శిక్ష పడింది. వీరితో బాటు పల్నాడులో ఉద్యమాలు నడుపుతున్న ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, మాడభూషి నరసింహాచార్యులు కూడా జైలు శిక్ష పడింది. స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు తప్పవని ప్రజలను హెచ్చరించటానికి వీరందర్నీ కారం పూడిలో జరుగుతున్న తాలూకా సభల ప్రదేశం మీదుగా రాజమండ్రి సెంట్రల్ జైలు తరలించారు. ఆ సమయంలో సభా నాయకులు, ప్రజలు శిక్షకు గురైన వారిని చూసి జయజయధ్వానాలు చేశారు. జైలు జీవతం గడిపి బయటకు వచ్చిన వీరు వెనుకడుగు వేయకుండా స్వాతంత్ర్య ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అయితే వీరికి పెద్దగా గుర్తింపు లభించలేదు. స్థానికులకు సైతం వీరికి గురించి అంతగా తెలియదు. గణతంత్ర్య, స్వాతంత్ర్య దినోత్సవాలప్పుడు కూడా ప్రజా ప్రతినిధులుగాని, అధికారులు గాని వారి త్యాగాలను గుర్తుచేసుకోరు. ఇదే కోవకు చెందిన వాడు యల్లంపల్లి శేషు. ఇతడు పుల్లరి ఉద్యమ వీరుడు కన్నెగంటి హనుమంతు అనుచరుడు. 1922 ఫిబ్రవరి 26న పోలీసులు హనుమంతుపై కాల్పులు జరిపినప్పుడు అడ్డుపడ్డాడు. బ్రిటీష్ వారి తూటాలకు హనుమంతుతో పాటు శేషు కూడా ప్రాణాలు విడిచాడు. అయినా ఈయన్ను స్మరింకునే వారే లేరు. రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘ సభ్యులుగా వున్న రెంటచింతలకు చెందిన నాళం మట్టపల్లి పల్నాడు జరిగిన అనేక స్వరాజ్య ఉద్యమాల్లో పాల్గొని, నిర్వహించారు. మహాత్మాగాంధిని రెంటచింతలకు రప్పించారు. 1922లో 6 నెలలు రాజమండ్రి జైలులో శిక్షా కాలం పూర్తిచేసుకొని, తిరిగి జాతీయోద్యమంలో పాల్గొని, ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా వాలంటీర్లకు భోజనం పెట్టినందుకు 1930 ఆగస్టు 14న నర్సరావుపేట డిప్యూటి కలెక్టర్ నాళం మట్టపల్లికి మూడు నెలలు జైలు శిక్ష విధించారు. రెంటచింతలకు చెందిన పెరుమాళ్ల శాయన్న శ్రేష్టి 1922లో రాజమండ్రి సెంట్రల్ జైలులో 6 నెలల శిక్ష అనుభవించారు. మాచర్లకు చెందిన గుర్రం మల్లయ్య, రంగా చెంచయ్య, సత్యనారాయణ, శేషయ్య, కర్నాటి పుల్లయ్య, ముటుకూరుకు చెందిన లింగా కోటయ్య (పల్నాటి గాంధి), గోపవరపు రామయ్య, వెల్దుర్తికి చెందిన వెండవల్లి హనుమంతరావు, దుర్గికి చెందిన కపలవాయి అప్పయ్య, కటకం పెద్దన్న, నలబోతుల నర్సయ్య, అడిగొప్పల శ్రీవైష్ణవ బ్రదర్స్, కారంపూడి రామరాజు వీరేశ్వర లింగం, దుగ్గరాజు మట్టపల్లి, సూరె శేషయ్య, రెంటచింతలకు చెందిన ఏచూరి వెంకయ్య, పేరయ్య తదితర నాయకులు స్వరాజ్య ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమ జ్వాలలను రగిలించారు. స్మారకాలు ఏర్పాటు చేయాలి నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జానహమ్మద్‌లు నివాసమున్న వీధులకు వారి పేర్లు పెట్టి గౌరవించుకోవాలి. ఇతర గ్రామాల పోరాట యోధులకూ తగిన గుర్తింపు వుండేలా వారి పేర్లతో కూడిన స్మారకాలు ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి. పాఠశాలల్లో స్థానిక దేశ భక్తుల ఉద్యమ పోరాటాల్ని గూర్చి విద్యార్థులకు వివరించాలి. స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్థానిక స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా స్మరించుకొనేలా చూడాలి.

# పెండింగ్ ఎస్సీ కేసుల పరిష్కారానికి ఎస్సీ కమిషన్ సానుకూల చర్యలు

## వేముల అశోక్ సీనియర్ హైకోర్టు న్యాయవాది




**న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ప్రతినిధి - నివాస్ న్యూస్ ):**

సీనియర్ హైకోర్టు న్యాయవాది వేముల అశోక్ ఈ రోజు ఉదయం నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్ చైర్మన్ శ్రీ కిషోర్ మక్వానా జీని వారి కార్యాలయంలో గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వేముల అశోక్ మాట్లాడుతూ - "ఎస్సీ కమిషన్ నిరంతరం చేస్తున్న కృషి వల్ల ఇప్పటికే అనేక కుటుంబాలు న్యాయం పొందాయి. భవిష్యత్తులో కూడా ఈ సానుకూల చర్యలు కొనసాగితే మరెంతోమంది జీవితాల్లో వెలుగులు నిండుతాయి" అన్నారు. అలాగే, "తెలంగాణలో ఎస్సీ కమిషన్ ద్వారా పరిష్కరించబడిన ప్రతి కేసు, ఆ కుటుంబంలో ఆనంద వెలుగులు నింపుతుంది. ఇది సమాజానికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. చైర్మన్ కిషోర్ మక్వానా , పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో తీసుకొని, సత్వర పరిష్కారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ భేటీ ద్వారా ఎస్సీ కమిషన్ యొక్క సానుకూల దృక్పథం, భవిష్యత్తులో మరెన్నో కేసులు విజయవంతంగా పరిష్కరించబడే దిశగా ముందడుగు వేస్తుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. "ఎస్సీ కమిషన్ కృషి వల్ల వెన్నెలవారీగా వెలుగులు చేరిన ఇళ్లలో, మరిన్ని ఆనంద విరుజల్లులు కురిసే రోజులు దూరంలో లేవు" అని వేముల అశోక్ భావోద్వేగంగా తెలిపారు.

# వైద్యుల వ్యాపార మాయాజాలం..!

## "వైద్య నారాయణ హరి" నుంచి "వాణిజ్య నారాయణ హరి" వరకూ - పేదల రక్తం తాగే డాక్టర్లు

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 13:**



సేవా వృత్తిగా భావించాల్సిన వైద్య వృత్తిని కొంతమంది ప్రభుత్వ డాక్టర్లు కాసుల కోసం వ్యాపారంగా మార్చేశారని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "వైద్యుడు అంటే కనబడని దేవుడు, కాని డబ్బు కోసం ప్రాణాలను పీడించే వ్యాపారి అయితే ఆ దేవుడి ముఖం మసకబారుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం బయట వ్యాపార సామ్రాజ్యం

ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ఆసుపత్రిలో తూ తూ మంత్రం లా పని.

రోగులకు సరైన చికిత్స ఇవ్వకుండా "మా ప్రైవేట్ క్లినిక్‌కి రండి" అంటూ రోగులను మళ్లించడం.

ప్రభుత్వ ఆసుపత్రుల సదుపాయాలు అరకొరగా ఉన్నాయని సాకుతో రోగులను ప్రైవేట్ దవాఖానలకు లాగడం.

పేదలపై డాక్టర్ల దోపిడీ పద్ధతులు

ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం ప్రైవేట్ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు, అన్ని పరీక్షలు.

వేలు వేలు రూపాయల బిల్లులు కట్టి, రోజుకు లక్షల ఆదాయం.

పేదల వద్ద నుండి పైసలు పైసలుగా లాగి, కోట్లకు వ్యాపార సామ్రాజ్యం.

ప్రజల ఆగ్రహం కఠిన చట్టం కావాలి

ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థి సంఘాలు ఏకస్వరం చెబుతున్నాయి

"చికిత్స వృత్తి వ్యాపారం కాదు, సేవ. సేవను వ్యాపారంగా మార్చినవాడు వైద్యుడు కాదు, పేదల రక్తం తాగే దోపిడీదారుడు."

ప్రజాధర్మ పార్టీ డిమాండ్

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు ప్రభుత్వ విధుల్లోనే పరిమితమవ్వాలి.


ప్రైవేట్ ఆసుపత్రి నడిపితే లేదా పని చేస్తే వెంటనే సస్పెండ్ చేయాలి.

కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి కొత్త జీ.ఓ. తీసుకురావాలి.

డాక్టర్ అనేది సేవా మూర్తి. పేదల కన్నీళ్లు, రక్తం, శ్వాసలతో సంపద కట్టే వృత్తి కాదు. "వైద్య నారాయణ హరి" అనే గౌరవం నిలబెట్టుకోవాలంటే, ప్రైవేట్ వ్యాపారం పేరుతో ప్రజల ప్రాణాలపై దోపిడీ చేసే ప్రభుత్వ వైద్యులపై కఠిన చర్యలు తప్పనిసరి.

# పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు రద్దు చేయాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అమరావతి బ్యూరో : పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు రద్దు చేయాలని, కేంద్ర బలగాల ఆధ్వర్యాన తిరిగి ఎన్నికలు నిర్వహించాలని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎన్నికలు మొత్తం రిగ్గింగ్ జరిగాయన్నారు. వైసిపి ఏజెంట్లు లేకుండా పోలింగు ప్రక్రియ నిర్వహించారని, ఎక్కడికక్కడ ఏజెంట్ల ఫారాలు చింపేసి టిడిపి దౌర్జన్యం చేసిందని ఆరోపించారు. పోలింగు కేంద్రాల నుండి వైసిపి ఏజెంట్లను తరిమేశారని పేర్కొన్నారు. పోలీసు సహకారంతోనే అధికార పార్టీ దౌర్జన్యకాండ నిర్వహించిందని తెలిపారు. పులివెందుల జడ్‌పిటిసిలో ఆరు పంచాయతీలుంటే 700 మంది పోలీసులను నియమించారని తెలిపారు. ప్రతి పోలింగు కేంద్రం వద్ద 400 మంది టిడిపి కార్యకర్తలు అలా దాదాపు ఎనిమిది వేలమంది వచ్చారని తెలిపారు. ఇటు పోలీసులు, టిడిపి కార్యకర్తలు ఓటరుకు ఒక రౌడీ చొప్పున మోహరించారని అన్నారు. అంతా కలిసి వైసిపి నాయకులపై దాడులు, దౌర్జన్యాలు చేశారని పేర్కొన్నారు. దీన్ని ప్రజాస్వామ్య ఎన్నికలంటారా? అని ప్రశ్నించారు. మంత్రులు గ్రామాలను పంచుకున్నారని, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ తిష్టవేసి యథేచ్ఛగా దాడులు చేయించారని పేర్కొన్నారు. అయినా పోలీసులు ఏ మాత్రమూ పట్టించుకోలేదని, అధికార పార్టీకి పూర్తిగా వత్తాసు పలికారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారు ఓటర్లుగా ఉన్న ఫొటోలను, వీడియోలను ప్రదర్శించారు. ముఖ్యమంత్రికి ఆయన పరిపాలన మీద నమ్మకం ఉంటే ఇంతటి దౌర్జన్యం చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. బూత్‌లలో వీడియో రికార్డులను బయటకు ఇస్తే అసలు విషయం బయటకు వస్తుందని అన్నారు. రిగ్గింగు కోసం పోలింగు కేంద్రాలను మార్చేశారని, ఒక ఊరివారు మరొక ఊరిలో ఓటు వేసేలా మార్పులు చేర్పులు చేశారని, మూడు, నాలుగు కిలోమీటర్లు వెళ్లి ఓటు వేసేలా కుట్రలు పన్నారని తెలిపారు. ఓటు కోసం వెళుతున్నవారిని ఎక్కడికక్కడ కొట్టారని, వేధించారని అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి నల్లపురెడ్డి పల్లెలో వందల మందితో తిష్టవేస్తే పట్టించుకోలేదని, పుత్తా చైతన్య ఈ కొత్తపల్లిలో, బిటెక్ రవి కవనంపల్లిలో తిష్ట వేసి ఓటర్లను బెదిరించారని అన్నారు. వైసిపి ఓటర్లను పోలీసులు ఇష్టం వచ్చినట్లు కొట్టారని అన్నారు. డిఐజి కోయ ప్రవీణ్.. గరికిపాటి రామ్మోహన్‌రావుకు సమీప బంధువని, ఆయన ఆధ్వర్యంలో ఎన్నికలు జరిపారని విమర్శించారు. కాల్చిపారేస్తామంటూ ఓ డిఎస్‌పి బెదిరింపులకు దిగారని వివరించారు. కోయప్రవీణ్ తెలుగుదేశం కార్యకర్తలా పనిచేశారని ఆరోపించారు. కవనంపల్లి సర్పంచ్ ఇంట్లో తుపాకీ పెట్టి మరీ బెదిరించారని అన్నారు. ఒంటిమిట్టలో మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతోనే నక్సలిజం పుడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలన్నీ భవిష్యత్‌లో టిడిపి నాయకులకు చుట్టుకుంటాయని తెలిపారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావొచ్చని, ఇప్పటికైనా మార్పు తెచ్చుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని అన్నారు.

రాహుల్ గాంధీతో కలవాల్సిన అవసరం లేదు

కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీతో కలవాల్సిన అవసరం లేదని జగన్ అన్నారు. గత ఎన్నికల తరువాత ఓట్లు అక్రమాలు జరిగాయని చెబితే అప్పుడు మాట్లాడలేదని, ఇప్పుడు వేర్వేరు రాష్ట్రాల అంశాలు చెబుతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ హాట్‌లైన్లో చంద్రబాబుతో టచ్‌లో ఉన్నారని వివరించారు. అందుకనే రాష్ట్రంలో ఎన్నికల అక్రమాల గురించి మాట్లాడటం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్కం ఠాగూర్.. చంద్రబాబు గురించి మాట్లాడటం లేదని, కూటమి ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించడం లేదని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశంఘనంగానిర్వహణ





కొత్తగూడెం, నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో బుధవారం నాడు మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం ఘనంగా జరిగిందిఈ సమావేశం జిల్లాలోని అన్ని మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులుకార్యకర్తలతో కిక్కిరిసింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ విభాగం నుండి జాతీయ కార్యనిర్వాహకులు మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గంటా వినయ్ హాజరై పార్టీ బలోపేతానికి నూతన వ్యూహరచన గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు బలోపేతం,యువతకు అధిక ప్రాధాన్యం కల్పించడం వంటి అంశాలపైవిలువైనసూచనలు చేశారు సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలనిప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలనిపిలుపునిచ్చారు రాష్ట్రము లోని అన్ని జిల్లాల సరసన భద్రాద్రి కొత్తగూడెం సమావేశం కూడా ఉత్సాహవంతంగా చర్చలతో, సంకల్పాలతో నిండిన వేదికగా నిలిచింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సమావేశంలో రాబోయే పార్టీ కార్యక్రమాల రూపురేఖలు,కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించే చర్యలు,బూత్ స్థాయి కమిటీల ఏర్పాటుకు మాస్టర్ ప్లాన్ సిద్ధంచేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది

# పొగాకుకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించిన విద్యార్థులకు అంశాలపై పోటీలు బహుమతి ప్రధానం.





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని ఏడు , ఎనిమిది, తొమ్మిదో తరగతుల విద్యార్థులకు పొగాకు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలు సేకరించే పోటీలు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో ఈనెల మూడవ తేదీన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం క్రోసూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా కె నేహ, ఈ పవన్, పి శైలజ లకు ప్రధానోపాధ్యాయులు దుగ్గిబాబు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, ఉపాధ్యాయులు కే రామాంజనేయులు లు మరియు కన్సిలేషన్ బహుమతులను ఉపాధ్యాయుని బి తులసి సౌజన్య లు వాళ్ల చేతుల మీదగా అందజేశారు.విద్యార్థులు పొగాకు హానికరత గురించి పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ గురించి ప్రజలకు వివరించి వారి నుండి సంతకాలు సేకరించటం పట్ల విజేతలను ప్రధానోపాధ్యాయులు దుగ్గిబాబు , ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు ప్రత్యేకంగా అభినందించారు. ప్రథమ బహుమతి పొందిన కే. నేహ వెయ్యి సంతకాలు సేకరించినట్లు , ద్వితీయ బహుమతి పొందిన పవన్ గుప్తా 811 సంతకాలు సేకరించినట్లు, తృతీయ బహుమతి పొందిన పి. శైలజ 630 సంతకాలు సేకరించినట్లు శిఖా శాంసన్ తెలియజేశారు.

# అత్యంత ఘనంగా శ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రోత్సవములు





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రసిద్ధ పుణ్యక్షేత్రము పంచారామము అయినటువంటి శ్రీ బాల చాముండిగా సమేత అమరేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఈరోజు పవిత్రోత్సవాలలో భాగంగా మొదటి రోజున ఉదకశాంతి పంచగవ్యప్రాసన, సర్వతోభద్రమండపారాధన, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, విశేష హోమములు జరిగినవని, భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మరియు సహాయ కమిషనర్ రేఖ గారు తెలిపి ఉన్నారు. రేపు కార్యక్రమాలలో రెండవ రోజు, ఈ రోజున మూలవిరాట్ అన్నిటికి కూడా పవిత్ర ధారణ జరుగుతుందని ఎంతో పవిత్రంగా జరిగేటువంటి ఈ కార్యక్రమాన్ని భక్తులందరూ కూడా తిలకించి శ్రీ స్వామివారి అనుగ్రహాన్ని పొంది తీర్థప్రసాదాలు స్వీకరించవలెనని తెలిపినారు


# పెదలంక, పెసరలంక గ్రామాలలో పర్యటిస్తున్న తహసిల్దార్ శ్రీనివాసరావు

## -లంక గ్రామాలలో వరద ఉద్ధృతిని పరిశీలిస్తున్న తహసిల్దార్ శ్రీనివాసరావు



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి : ప్రకాశం బ్యారేజీ నుండి నీటి మట్టం రేపటిలోగా పెరగనున్నదని తాసిల్దార్ శ్రీనివాసరావు ఈరోజు పెదలంక, పెసర్లంక గ్రామాలలో పర్యటిస్తూ గ్రామస్తులకు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. స్థానిక రెవెన్యూ సిబ్బందిని తక్షణ సహాయక చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలను గుర్తించవలసిందిగా ఆదేశించారు. గ్రామ సచివాలయ అధికారులకు ఉద్యోగ విధులలో అలసత్వం పనికిరాదని, రానున్న రెండు మూడు రోజులలో వరద ఉధృతి ఉన్న కారణంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, విద్యుత్ శాఖ వారితోను మండల స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వారి వెంట డిప్యూటీ తాసిల్దార్ శాంతా లక్ష్మి, ఇంచార్జ్ ఆర్.ఐ. శివరామకృష్ణ, ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# తెలుగు అమ్మాయిని టాలెంట్ గుర్తించాల్సిందే..!



టాలీవుడ్ లో సైడ్ రోల్స్ తో పాటుగా చిన్న సినిమాల్లో హీరోయిన్ గా చేస్తూ మెప్పిస్తున్న భామ పూజిత పొన్నాడ. తెలుగు అమ్మాయి అయిన పూజిత రంగస్థలం లో ఆది పినిశెట్టి లవర్ గా కనిపించి అలరించింది. అందం అభినయం ఉన్నా సరే అమ్మడికి లక్ కలిసి రావట్లేదు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆడియన్స్ కి పెద్దగా రిజిస్టర్ అవ్వట్లేదు. వచ్చిన అర కొర అవకాశాలనే చేస్తూ కెరీర్ వెళ్లదీస్తుంది అమ్మడు. సినిమాల కన్నా ఫోటో షూట్స్ తో ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుంది పూజిత. అందుకే అమ్మడి సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా ఎక్కువగానే ఉన్నారు. తరచూ తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజిత. అయితే తన గ్లామర్ సైడ్ కన్నా తన క్యూట్ లుక్స్ తో ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు బీచ్ లో శారీ లుక్ లో ఫోటో షూట్ చేసింది. అది చూసిన కుర్రాళ్లు పూజిత నా హృదయ దేవత నువ్వే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ శారీలో వావ్ అనిపించేలా అమ్మడి అందాలు కేక పెట్టిస్తున్నాయి. సరైన ఛాన్స్ వస్తే చాలు తన టాలెంట్ ఏంటో చూపించాలని చూస్తున్న పూజిత పొన్నాడకి అలాంటి అవకాశం రావట్లేదని చెప్పొచ్చు. లాస్ట్ ఇయర్ ఓదెల రైల్వేస్టేషన్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించిన పూజిత ఆకాశ వీధుల్లో అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ప్రస్తుతం రవితేజ రావణాసుర తో పాటుగా తమిళంలో భగవాన్ సినిమా చేస్తుంది పూజిత. తెలుగు అమ్మాయి కదా గ్లామర్ విషయంలో అడ్డు చెబుతుందేమో అనుకుంటే తను చేస్తున్న సినిమాల్లో లిప్ లాక్స్ ఇస్తూ ఫుల్ కోపరేట్ చేస్తుంది పూజిత. అలాంటిది స్టార్ ఛాన్స్ వస్తే రెచ్చిపోకుండా ఉంటుందా చెప్పండి. కానీ అలాంటి ఛాన్స్ ఒకటి ఇచ్చి ఆమెను ఎంకరేజ్ చేస్తే మాత్రం పూజిత నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది.

# 'పౌజీ' కోసం వాళ్లిద్దరి మధ్యా పోటీ!






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ పౌజీ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. 1800 ఏళ్ల కాలం నాటి పీరియాడిక్ స్టోరీలో అద్భుతమైన లవ్ స్టోరీని ఆవిష్కరి స్తున్నాడు. ఇందులో అందమైన ప్రేమ కథతో పాటు అంతకు మించి కళ్లు చెదిరే భారీ యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఉంటున్నాయి. ఇందులో డార్లింగ్ కి ప్రభాస్ కి జోడీగా ఇమ్మాన్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే లాంచింగ్ రోజే అమ్మడు అభిమానుల మనసులు దొచేసింది. తన అందచందాలతో నెట్టింట సంచల నమైంది. అటుపై డాన్సులో తానెంత ప్రొఫెషనల్ అన్నది ఓ వీడియో ద్వారా అర్ధమైంది. అంతటి ట్యాలెం టెడ్ బ్యూటీ ఇంతకాలం ఎక్కడ ఉంది? అనే చర్చకు తెరి తీసిందంటే? ఇమాన్వీ పై ఏ రేంజ్ లో హై వచ్చిందో అర్ధమవుతుంది. ఇమాన్వీలో ఇవన్నీ చూసే హను ఛాన్స్ ఇచ్చాడన్నది అంతే వాస్తవం. కంటెంట్ లో ఏది బెస్ట్ అంటే..? అయితే ఇందులో సెకెండ్ లీడ్ కూడా ఒకటుంది. ఆ పాత్ర కోసం ఇప్పటికే మృణాల్ ఠాకూర్ ను పరి శీలిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. కానీ మృణాల్ నటిస్తే ఫ్రెష్ ఫీల్ రాదు ? అన్న ఆలోచనలోనూ హను ఉన్నాడుట. ఈ నేపథ్యంలోప్రత్యామ్నాయంగా బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీని పరిశీలిస్తున్నారుట. కల్కి 2898 లో దిశా నటించిన సంగతి తెలిసిందే. తెరపై కనిపించింది కాసేపే అయినా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసింది. ఈ నేపథ్యంలో మృణాల్ కంటే దిశా పటానీ అయితే బాగుంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. అయితే ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. దీంతో మృణాల్–దిశా పటానీ మధ్య ఛాన్స్ విషయంలో పోటీ కనిపిస్తుంది. మృణాల్ ఠాకూరు కూడా ఇప్పటి వరకూ ప్రభాస్ తో నటించే ఛాన్స్ రాలేదు. అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఇప్పుడా ఛాన్స్ వచ్చినట్లే వచ్చి చేజారుతున్నట్లు కనిపిస్తుంది.

# శ్రీలంక తీరంలో బికినీ బ్యూటీ వేషాలు

ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. గోవా టూరిజం అంతకంతకు దిగజారుతోందని నివేదికలు ఉన్నా .. లక్ష్యద్వీప్ టూరిజాన్ని డెవలప్ చేయాలని ప్రభుత్వం పూనుకున్నా.. మాల్దీవులకు డిమాండ్ తగ్గలేదు. ఒంటరి దీవుల్లో చిల్ అయ్యేందుకు తారలు ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇతరులకు భిన్నంగా నేహా శర్మ ఇటీవల శ్రీలంక తీరంలో తళుక్కున మెరిపించింది. బ్లాక్ మోనోకినిలో హృదయాలను కొల్లగొట్టింది. బీచ్ లో అందమైన భంగిమలతో నేహా శర్మ చెలరేగిపోయింది. నేహా ఫిట్‌నెస్ ఫ్రీక్ అన్న సంగతి తెలిసిందే. జిమ్‌లు స్టూడియోల వెలుపల ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు కూడా జిమ్ లో కసరత్తులు చేసాకే ఇలా బీచ్ లో ప్రత్యక్షమైంది. ప్రస్తుతం ఈ ఫోటోలను యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు. ఈసారి సీక్వెల్‌లో చించేద్దాం! కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నేహా చివరిగా విజయ్ దేవరకొండఫ్యామిలీ స్టార్‌లో అతిథి పాత్రలో కనిపించింది. కానీ ఈ సినిమా ఫ్లాపైన సంగతి తెలిసిందే. టాలీవుడ్ బాలీవుడ్ లో కొన్ని పెద్ద సినిమాల్లో నటించినా కానీ నేహా శర్మ ఫేట్ మారలేదు. కాంపిటీషన్ లో ఈ భామ వెనకబడింది. నేటితరం చిల్లింగ్ గాళ్స్ రేసులో దూసుకుపోతున్నా, నేహా కేవలం మోడలింగ్ అసైన్ మెంట్స్ ఇన్ స్టా పోస్టులకు పరిమితమైంది. హేరాఫేరి 3 లో నటిస్తోందని కబురందినా కానీ ఈ సినిమా తాజా అప్ డేట్ అందలేదు.

నివాస్ న్యూస్

# వీరమల్లుతో అందాల భామ.. అంతా సిద్ధం..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. సినిమాలో ఇప్పటికే నిధి అగర్వాల్ జాక్వెలిన్ లాంటి అందాల భామలు నటిస్తుండగా మరో అందాల భామ నోరా ఫతేహి కూడా భాగం అవుతుందని తెలుస్తుంది. బాహుబలి సినిమాలో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఓ పక్క బాలీవుడ్ సినిమాలతో బిజీ బిజీగా ఉంటుంది. అయితే సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి ఏ చిన్న ఛాన్స్ వచ్చినా సరే కాదనకుండా చేస్తుంది అమ్మడు. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా లో కూడా నోరా ఫతేహి రిజిస్టర్ అయ్యే రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. ఈ నెల చివరన మొదలయ్యే షెడ్యూల్ లో నోరా పాల్గొంటుందని తెలుస్తుంది. ఆమెతో కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తుంది. వీరమల్లు సినిమాలో తన పాత్రతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని అలరించనుంది నోరా ఫతేహి. వచ్చిన ప్రతి ఛాన్స్ వదలకుండా చేస్తూ వస్తుంది నోరా. అందాల భామ బాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో అలరిస్తుంది. తెలుగులో కూడా అలాంటి ఛాన్స్ లే వస్తుండటంతో ఇక్కడ కూడా తన టాలెంట్ చూపిస్తుంది. ఇక వీరమల్లు లాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ లో నటించడం ఆమె కెరీర్ గ్రోత్ కి హెల్ప్ చేస్తుందని చెప్పొచ్చు. హరి హర వీరమల్లు సినిమా క్రిష్ ఎంతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. సినిమాలో ఫ్యాన్స్ అంతా సరికొత్త పవన్ కళ్యాణ్ ని చూస్తారని తెలుస్తుంది. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా జాగ్రత్త వహిస్తున్నారని తెలుస్తుంది. కొన్నాళ్లుగా షూటింగ్ వాయిదా పడుతుండగా ఈసారి పవన్ సినిమా పూర్తి చేసేందుకు పూర్తి డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్న ఈ సినిమా పవర్ స్టార్ ఫ్యాన్స్ అందరిని మెప్పించేలా చేస్తుందని అంటున్నారు. ఈ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ కి కుదరకపోతే దసరాకి వాయిదా వేసే ఛాన్స్ ఉందని టాక్.